నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 07 డిసెంబర్ 2023 www.navatelangana.com

కొత్త ప్రభాకర్‌రెడ్డికి అభినందనలు తెలిపిన నగేష్



నవతెలంగాణ-రామచంద్రాపురం

దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొం దిన మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని బుధవారం ఆయన నివాసం లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూరుగడ్డ నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


హరీశ్‌రావును కలిసిన కార్పొరేటర్ సింధు



నవతెలంగాణ-రామచంద్రాపురం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. భారతి నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్‌కు సుమారు 1434 మెజార్టీ వచ్చినందుకు కార్పొరేటర్ దంపతులకు అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులకు వారి కష్టసుఖాల్లో ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందన్నారు.

పంచాయతీ ఎన్నికలు జరిగేనా..!



గ్రామపంచాయతీ పాలక వర్గాల పదవి కాలం ముగియనున్నందున ఎన్నికలు జరుగుతాయా..? పదవి కాలాన్ని పొడగిస్తారా..? లేక ప్రత్యేక అధికారులకు అప్పజెబుతారా..? స్పష్టత రావాల్సి ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరనున్న వేళ పంచాయతీ ఎన్నికలకు సిద్దం అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రం ప్రిపరేషన్ చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పూర్తి స్థాయి మంత్రివర్గం ఏర్పాటు చేసిన తర్వాతనే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడనుంది. కొత్త ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలకు ఆదేశిస్తే వెనువెంటనే కార్యాచరణలోకి దిగేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా..? లేక జనవరి తర్వాత మరేదైనా నిర్ణయం తీసుకుంటుందా..? సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంపైనే ఆధారపడి ఉంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

- జనవరి 31తో ముగియనున్న సర్పంచుల పదవీకాలం
- పదవి కాలం పొడిగింపా.. ప్రత్యేక అధికారులా?
- ప్రభుత్వం ఆదేశిస్తే నిర్వహణకు సంసిద్ధం
- ఎన్నికల ప్రిపరేషన్‌లో యంత్రాంగం
- సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల పై కసరత్తు
- సమాచార నివేదికలు పంపుతున్న కార్యదర్శులు

సర్పంచులు, వార్డు సభ్యుల పదవి కాలం వచ్చే నెలతో ముగియనుంది. దీంతో ఎన్నికలు జరుగుతాయనే ప్రచారం సాగుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వం కూడా మారినందున ఎన్నికలకు వెళ్లే అవకాశముందనే చర్చ జరుగుతోంది. అందుకే అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుందని చెబుతున్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఐదేళ్లకోసారి గ్రామపంచాయతీల ఎన్నికలు నిర్వహించాలి. ప్రస్తుత సర్పంచ్‌ల పదవి కాలం 2024 జనవరి 31 తో ముగియనుంది. దీంతో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కోసం అధికార యంత్రాంగం సమాయత్తమవుతుంది.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 1574 గ్రామపంచాయతీలు ఉన్నాయి. జిల్లాల వారిగా చూస్తే సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామ పంచాయతీలున్నాయి. సిద్దిపేట జిల్లాలో 499 పంచాయతీలు, మెదక్ జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గత ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ కేటగిరి కింద రిజర్వేషన్లు ఖరారు చేశారు. ప్రతి రిజర్వేషన్ కేటగిరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల్లో మహిళలకు 50 శాతం స్థానాలను రిజర్వు చేశారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గత ఎన్నికలప్పుడు చేసిన రిజర్వేషన్లు పదేళ్ల పాటు కొనసాగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినందున పాత చట్టం ప్రకారం ఈ సారి కూడా గత ఎన్నికల వేళ ఉన్న రిజర్వేషన్లనే కొనసాగిస్తారా..? లేక చట్టంలో ఏదైన సవరణలు చేస్తారా అనేది స్పష్టతలేదు. అధికారులు మాత్రం పాత రిజర్వేషన్లు ఉండొచ్చంటున్నారు.

జనవరి 31తో పదవీ కాలం ముగింపు..

ప్రస్తుత సర్పంచ్‌ల పదవీకాలం 2024 జనవరి 31లో ముగియనుంది. మరో 50 రోజుల్లో గ్రామ పంచాయతీల పాలక వర్గాలు రద్దు కానున్నాయి. ఐదేళ్ల పదవి కాలం ముగిసే లోపే ఎన్నికలు జరపాలి. ఆ ప్రకారమైతే వచ్చే నెల జనవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. స్థానిక సంస్థలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల మేరకైతే పాత పాలకవర్గం పదవి కాలం ముగియకముందే ఎన్నికలు జరిపి కొత్త పాలక వర్గాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. లేకపోతే గ్రామ పంచాయతీల్లో పరిపాలనా వ్యవహారాలు చట్టబద్ధంగా సాగడం కష్టమవుతది. ప్రస్తుమున్న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల్లో అత్యధిక శాతం బీఆర్ఎస్‌కు చెందిన వాళ్లే ఉన్నారు. వాళ్లకే పదవి కాలం పొడగించడం వల్ల కాంగ్రెస్‌కు ఉపయోగముండదు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన జోష్‌లో ఉన్నందున ఇదే ఊపులో పంచాయతీ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్‌కు అనుకూలమైన ఫలితాలు వచ్చే అవకాశముంది. ఆ కోణంలో ఆలోచించి ఎన్నికలు జరిపే అవకాశముందని కొందరు కాంగ్రెస్ వాళ్లు పేర్కొంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం వల్ల ప్రభుత్వంపై ఎన్నికల నిర్వహణ భారం పడుతుందని బావిస్తే ఎన్నికలకు వెళ్లకుండా పదవి కాలం పొడగించాల్సి ఉంటుంది. లేని పక్షంలో ప్రత్యేత అధికారులకు పంచాయతీలను అప్పజెప్పి పరిపాలనా వ్యవహారాల్ని చక్కబెట్టే అవకాశముంది.

వెంట వెంటనే ఎన్నికలు జరిగేనా?

అసెంబ్లీ ఎన్నికలు జరిగి వారం రోజులు కాకముందే వెంటనే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం సాధ్యపడుతుందా లేదా అనేది ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నికలకు పోవడం అంత మంచిది కాదనే భావన కూడా ఉన్నదంటున్నారు. మరోపక్క స్థానిక సంస్థలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం సకాలంలో ఎన్నికలు జరపాలి. అలా జరపకపోతే కూడా విపక్షాలకు అవకాశమిచ్చినట్లు అవుతుంది. అందుకే ప్రభుత్వం తప్పనిసరిగా పంచాయతీ ఎన్నికలు జరిపి తీరాల్సిందేనని మరొక వాదన వినిపిస్తుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్ళింది, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మాదిరిగా సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగిస్తుండడంతో పంచాయతీ ఎన్నికలకు పోవచ్చంటున్నారు.

ప్రిపరేషన్‌లో అధికార యంత్రాంగం

గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే అప్పటికప్పుడు ఏర్పాట్లు చేయడం కష్టమవుతుంది. అందుకే అధికార యంత్రాంగం గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రిపరేషన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. పదవి కాలం ముగియనున్న పంచాయతీలకు ఎన్నికలు జరపాలని ఆదేశిస్తే వెంటనే ప్రిపరేషన్ చేయడం కష్టమవుతుందని బావిస్తున్న అధికారులు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల జాబితాలకు సంబంధించిన వివరాలను తయారు చేస్తున్నారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ ప్రిపరేషన్‌లో ఉన్నట్లు చెబుతున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ సై..

గ్రామపంచాయతీ ఎన్నికలు వస్తే ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు సైతం సంసిద్ధమవుతున్నాయి. ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ సైతం స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలని చూస్తుంది. బీఆర్ఎస్ కూడా పంచాయతీల్లో పట్టు కోల్పోకూడదనే ఉద్దేశంతో క్యాడర్ సిద్ధమవు తోంది. ఎమ్మెల్యే ఎలక్షన్లో అభ్యర్థుల గెలుపు కోసం సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించారు. గ్రామాల్లో తమ ఆదిపత్యాన్ని చాటుకోవడం కోసం సర్వశక్తులు వడ్డీ పనిచేశారు. కాంగ్రెస్ నాయకులు సైతంపంచాయతీల్లో గెలిచి తీరాలన్న కసితో ఉన్నారు.



సునితా లక్ష్మారెడ్డికి జెడ్పీ వైస్ చైర్మెన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-జిన్నారం

నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ బృందం, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి బృందం ప్రత్యేకంగా కలిశారు. శాసనసభ ఎన్నికల్లో నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి విజయదుందుభి మోగించిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బీఆర్ఎస్ నేతలు ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు సోలక్ పల్లి ప్రభాకర్ రెడ్డి, జిన్నారం గాండ్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మంద రమేష్, అనిల్ రెడ్డి, బ్రహ్మేంద్ర బృందం కలిసి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని ప్రత్యేకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-జహీరాబాద్



పాత కక్షలతో వ్యక్తిపై దాడి చేసి దారుణంగా హత్య చేసిన ఘటన జహీరాబాద్‌లో బుధవారం జరిగింది. జహీరాబాద్ సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ పట్టణంలోని రంజోల్ పాలిటెక్నిక్ కళాశాలలో జర్నప్ప అనే వ్యక్తి వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ.. కళాశాలకు సమీపంలోనే కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. అయితే రెండు నెలల క్రితం అతని బైక్ చోరీకి గురైంది. వారి ఇంటి ఎదుట నివసించే శ్రీకాంత్ అనే వ్యక్తిపై జర్నప్ప అనుమానం వ్యక్తం చేస్తూ తరచూ గొడవలు పెట్టుకునేవాడు. గొడవలతో శ్రీకాంత్ విసిగిపోయి జర్నప్పను హతమార్చాలని ప్రణాళిక రచించాడు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి 9.30 గంటల సమయంలో విధులకు వెళ్తున్న జర్నప్పపై రాయి, కట్టెలతో శ్రీకాంత్ దాడి చేసి హతమార్చాడు. మృతుడి భార్య నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. త్వరలోనే నిందితుని పట్టుకుంటామన్నారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్టు తెలిపారు.



న్యాయవాదులకు నూతన సంవత్సర డైరీ పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు నూతన సంవత్సరం 2014 డైరీలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డి న్యాయవాదులతో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని న్యాయస్థానం న్యాయవాదులకు డైరీలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కృష్ణయ్య, బాలరాజ్, రామ్ రెడ్డి, మహేష్, శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, అరుణకుమారి, సురేందర్, నాగరాజ్, సతీష్, రాములు, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



అంగన్వాడీ చిన్నారులకు పలకలు పంపిణీ

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కాసాల గ్రామానికి చెందిన గడ్డమీది భవాని పుట్టినరోజు సందర్భంగా ఒకటో అంగన్వాడి చిన్నారులకు పలుకలు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని అంగన్వాడీ పిల్లలకు వస్తువులను పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ భవానిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యమ్మ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

న్యాల్కల్ నూతన తహసీల్దార్‌గా భాను కిరణ్



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్కల్ మండల నూతన తహసీల్దార్‌గా భాను కిరణ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా భూతుపూర్ మండలం నుంచి బది లీపై వచ్చిన ఆయనకు.. ఇక్కడి తహసీల్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ప్రజలు, రైతులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పనిచేస్తానన్నారు. ఎవరికైనా భూ సంబంధిత సమస్యలు ఉంటే నేరుగా తననే సంప్రదించాలన్నారు.



అంబేద్కర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం స్థానికంగా గల అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు, యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సముదాయ స్థానిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న ఎర్పుల శ్రీనివాస్ ,ఎంపీటీసీ వెంకటేశం గౌడ్ , మాజీ ఎంపీటీసీలు గుట్టమీద శ్రీనివాస్ రెడ్డి, పుట్టి భాస్కర్, బిజెపి సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, సుధాకర్, యువజన సంఘాల కన్వీనర్ గొర్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో ధాన్యం తడవకుండా చర్యలు

- రైతులు ఇబ్బంది పడొద్దు
- ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ మాధురితో కలిసి వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, సహకార, పౌరసరఫరాల శాఖల అధికారులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, తదితరులతో ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్స్ ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులు నష్టపోకుండా ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన సహకారాన్ని అందించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని, రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటది వెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రావద్దని, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, ఆయా అధికారులు ఎలాంటి సమస్య లేకుండా కొనుగోళ్ళు పూర్తి చేయాలని, ఎలాంటి తప్పిదం జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, మిల్లర్లు వచ్చిన ధాన్యం వెంట వెంటనే దింపుకోవాల న్నారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకొని సవ్యంగా ధాన్యం మిల్లులకు చేరేలా చూడాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను అప్రమత్తం చేయాలని, జిల్లాలో ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రోజువారిగా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన పేమెంట్స్ నిర్ణీత సమయంలో గా జరిగేలా చర్యలు తీసుకోవాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో 198 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 26,423 మంది రైతుల నుండి 1,44,393 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 19,532 మంది రైతులకు రూ.236.76 కో ట్లు చెల్లించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు, డిసిఓ ప్రసాద్, డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లైస్ డీఎం సుగుణ భాయ్, ఏపీఎంలు, డీపీఎంలు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.



సుల్తాన్‌పూర్‌లో పానెలుక్స్ ఫ్యాక్టరీ ప్రారంభం

నవతెలంగాణ-అమీన్‌పూర్

ఉడెకోరినా ఇండియా ప్రవేట్ లిమిటెడ్ సంస్థ తమ అనుబంధ సంస్థ అయిన కుసుమహార ఎంటర్ ప్రైజెస్‌తో కలసి అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్క్‌లో మరో నూతన బ్రాండ్ పానెలుక్స్ ఫ్యాక్టరీని బుధవారం ప్రారంభించింది. ఈ పానెలుక్స్ ఫ్యాక్టరీలో సంప్రదాయ ఉత్పత్తులతో పాటు అందుకు భిన్నంగా అత్యాధు నిక టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పూర్తి ఆటో మేటెడ్ యంత్రాలతో ఈ పరిశ్రమను రూపకల్పన చేశారు. అత్యాధునిక నాణ్యతను కలిగిన అల్యూమినియం హనీకాంబ్ ప్యానెల్‌లను మాత్రమే వినియోగిస్తూ కిచెన్, వార్డ్‌రోబ్‌లు మరియు ఆఫీస్ ఫర్నిచర్ ఉత్పత్తులను తయారు చేస్తున్న మొదటి ఫ్యాక్టరీ పానెలుక్స్ అని నిర్వాహకులు చెప్పారు.ఈ ఉత్పత్తులు 100శాతం పర్యావరణ అనుకూలంగా వుంటాయన్నారు. ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్రాంక్ ష్లోడె, హఫెల్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ఎర్ శ్రీనివాస్, ఐపీఎస్ (ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) డైరెక్టర్, తెలం గాణ స్టేట్ పోలీస్ అకాడమీ, నీలేష్ దేవ్ - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హఫెలే సౌత్ ఆసియాలు పాల్గొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో 20,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఫ్యాక్టరి నిర్మించారు.

సభకు రారు.. సమస్యలు పట్టించుకోరు

ఆనవాయితీగా సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజరు

- బుధవారం జరిగిన సమావేశంలోనూ ఖాళీ కుర్చీలే దర్శనం
- అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-జిన్నారం





మూడునెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశాలకు అధికారులు గైర్హాజరవడం పట్ల జిన్నారం ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి, మండలాభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాల్సిన సమావేశంలో ఖాళీ కుర్చీల దర్శనమే ప్రతీసారి ఆనవాయితీగా వస్తోందంటూ మండిపడుతున్నారు. కాగా మండల కేంద్రమైన జిన్నారంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ సమక్షంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలోనూ ఇదే సీన్ రిపీట్ అయింది. అధికారులు ఎప్పటిలాగే గైర్హాజరవడంతో ప్రజాప్రతినిధులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ.. 'అధికారులు సభకు రారు.. మా సమస్యలు పరిష్కరించరు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఖాళీగా కనిపించిన కుర్చీలు..

బుధవారం జరిగిన సమావేశంలో.. ఎంపీడీవో రాములు ఎంపీపీ రవీందర్ గౌడ్, జెడ్పీటీసీ ప్రభాకర్‌లను వేదికపైకి ఆహ్వానిస్తున్న సందర్భంలో సమావేశ మందిరంలో చాలామంది అధికారుల గైరాజాలతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. మెజార్టీ అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టారు. ముందుగా వ్యవసాయ శాఖకు సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి వివరిస్తున్న సందర్భంలో.. హాల్లో చాలా కుర్చీలు ఖాళీగా కనిపించడంతో పలువురు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. అసలు అధికారులందరూ మండల సభకు ఎందుకు హాజరు కావడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్, పొల్యూషన్, ఫారెస్ట్, ఎక్సైజ్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ అధికారులు మండల సభకు హాజరు కాకపోవడం ఏమిటంటూ నిలదీశారు.

మంచినీళ్లు రావు అని మిషన్ భగీరథ విభాగం అధికారులపై, విద్యుత్ విభాగ సమస్యలు తీరవు అని విద్యుత్ అధికారులపై, కోతుల బెడద తీవ్రంగా ఉన్నదని.. హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించడంలో హార్టికల్చర్ అధికారుల నిర్లక్ష్యం, ఫారెస్ట్ అధికారుల నిర్వాకం మారదు, ఇరిగేషన్ పొల్యూషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఇతరత్రా అధికార విభాగాల హాజరు ఎన్నటికీ బాగుపడును అంటూ ఎంపీటీసీ జనాభాయ్, ఆకుల భార్గవ్ ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, సర్పంచులు చిట్ల సత్యనారాయణ, ఖదీర్, ఆంజనేయులు తదితరుల బృందం తీవ్రంగా వాదించారు.

అధికారులందరూ హాజరు కావాల్సిందే...

మండల సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ రవీందర్ గౌడ్, జడ్పిటిసి కుంచాల ప్రభాకర్‌లు మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ సమావేశాలకు అన్ని స్థాయిల విభాగాల అధికారులు బాధ్యతగా సభకు హాజరు కావాల్సి ందేనంటూ సున్నితంగా హెచ్చరించారు. హాజరుకాని అధికారుల తీరుపై జిల్లా ఉన్నతాధికార యంత్రాంగానికి నివేదించాలన్నారు. విద్యుత్ అంశానికి సంబంధించిన వివరాలు, సమస్యలపై పలువురు సభ్యులు తీసుకువచ్చిన అభిప్రాయాలపై ఏం రాసుకున్నారంటూ విద్యుత్ అధికారుల తరపున హాజరైన బృందాన్ని ప్రశ్నిస్తే.. వారు సభలో తడబడిన తీరుపై సభ కొంతసేపు ఆశ్చర్యానికి గురి అయింది.

కాజిపల్లిలో ప్రభుత్వ భూముల అక్రమణ అరికట్టండి..

జిన్నారం మండలంలోని కాజిపల్లి పారిశ్రామిక పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అరికట్టాలంటూ ఎంపీటీసీ భార్గవ్ సభలో డిమాండ్ చేశారు. అధికారులు ఏం చేస్తున్నారు అంటూ ఆయన ప్రశ్నించారు.

సీఎం రేవంత్‌కు, ఎమ్మెల్యే గూడెంకు అభినందనలు..

శాసనసభ ఎన్నికల్లో విజయదుంది మోగించిన సీఎం రేవంత్ రెడ్డి బృందానికి ఎంపీపీ రవీందర్ గౌడ్, వరుసగా మూడోసారి హ్యాట్రిక్‌గా విజయాన్ని నమోదు చేసుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్‌లు మండల సర్వసర సమావేశం వేదికగా అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, ఎంపీడీవో రాములు, సర్పంచులు చిట్ల సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, ఆంజనేయులు, ఖదీర్, రేఖా, కృష్ణ, ఎంపీటీసీలు బత్తుల సంతోషి, మహేష్, జానా బాయ్, కోర బోయిన లావణ్య నరేష్, జిన్నారం జయప్రకాష్ నారాయణ, పిహెచ్‌సి డాక్టర్ కోమల తారక్, వెటర్నరీ డాక్టర్ విశ్వతేజ, ఐకెపి నరేందర్, అగ్రికల్చర్ ఆఫీసర్ రవీంద్రనాథ్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
2
గురువారం | 07 డిసెంబర్ 2023 | www.navatelangana.com

సునీత లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రోజా బాల్‌రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజాబాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డిలు బుధవారం మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సాపూర్‌లో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా చంటిక్రాంతి కిరణ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదిన వేడుకలను జోగిపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, ఆత్మ, మార్కెట్ డైరెక్టర్లు మహేష్ యాదవ్, నాయికోటి అశోక్, మాజీ ఎఎంసి చైర్మె డిబి. నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, ఎ.శంకరయ్య, మొగులయ్య, గోపాల్, బిర్లా శంకర్, ఖాజా పాషా, మల్లేశం,మహేష్, ఉస.నాగరాజు, కడాల రమేష్, పోచయ్య నరేష్, రఫిక్, మాబూదాన్, సాయిలు తదితరులు పాలగొన్నారు.



మహిపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఉత్తరాదీలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసముంటున్న ఉత్తరాదికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. వారిలో నరేంద్ర ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాదారులపై క్రిమినల్ కేసులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కాజీపల్లి గ్రామంలోని 181 సర్వే నెంబర్‌లో కొందరు వ్యక్తులు చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ఆ సర్వే నెంబర్‌లోని నిర్మాణాల పనులను అడ్డుకొని.. పనులు చేపట్టేందుకు ఉపయోగిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన కాజీపల్లి గ్రామస్తుడు జీతయ్యపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ.. బొల్లారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గతంలో ఇదేవిధంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అమ్ముకున్న వ్యవహారం రెవెన్యూ అధికారులు తెలిసి హెచ్చరించారు. అయినా సదరు వ్యక్తి అధికారుల సూచనలు లెక్కచేయకుండా మరల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడంతోపాటు రెవెన్యూ అధికారులను దుర్భాషలాడి వారిపట్ల అనుచితంగా ప్రవర్తించిన నేపథ్యంలో రెవెన్యూ అధికారి జయప్రకాష్ నారాయణ బొల్లారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంచన దేవీ గత పదేండ్లుగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మబస్తీలో నివాసముంటు న్నది. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆమె బుధవారం మృతి చెందింది. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో ఆమె పదహారేండ్ల కూతురు అనాథగా మారింది. ఈ నేపథ్యంలో అంత్యక్రియల కోసం కూడా డబ్బుల్లేక ఇబ్బందులు పడుతుండడంతో.. విషయం తెల్సుకున్న బీఆర్ఎస్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. దాంతో మృతురాలు కుటుంబ సభ్యులు కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని మునిపల్లి నోడల్ అధికారి భాస్కర్, కంకోలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తుకారాం సూచించారు. మండలంలోని లింగంపల్లి ప్రాథమిక పాఠశాలను వారు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అమీనోద్దీన్, ఉపాధ్యాయులు మల్లేశం, ప్రదీప్ కుమార్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

సర్వసభ్య సమావేశం వాయిదా



నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూర రైతు వేదికలో బుధవారం నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్‌కు సభ్యులు తగిన సంఖ్యలో హాజరు కాకపోవడంతో సమావేశాన్ని నేటికి(గురువారానికి) వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో శారదాదేవి తెలిపారు. కాగా ప్రజాప్రతినిధులే కాదు అధికారులు కూడా అంతంత మాత్రమే హాజరు కావడంతో సమావేశ మందిరంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. సమావేశానికి ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీటీసీలు కిషన్‌రావు పాల్గొన్నారు.

ఊట్ల అయ్యప్పకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-జిన్నారం

ఊట్ల అయ్యప్ప ఆలయంలో బుధవారం పడిపూజ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకాంత్ కులకర్ణి, గురు స్వాముల బృందం ఆధ్వర్యంలో అయ్యప్పకు అభిషేకాలు, హెూమం, 18 మెట్ల ప్రతిష్ట పూజ, పంబ ఆరట్టు పూజలు చేపట్టారు. ఊట్ల దాదిగూడ, రామ్‌నగర్ కాలనీల్లో గణపతి, అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలను ఊరేగించి ఊట్ల పెద్ద చెరువులో పంబ ఆరట్టు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరివి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శివరాజ్, జహంగీర్ రెడ్డి, అయ్యప్ప భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి







రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్థంతి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అసమానతలను అంతమే చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని.. ప్రతీ ఒక్కరూ అందుకు కృషి చేయాలన్నారు.

























నవతెలంగాణ-జహీరాబాద్

బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశాడన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకల్ సుభాష్, అల్లాడి నర్సింలు, ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, ఆత్మ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్,మోహిఉద్దిన్,మాజీ కౌన్సిలర్లు నామ రవికిరణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం నేటి తరాలకు సదా ఆచరణీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు తొలగించి, ప్రతి ఒక్కరికి సమానత్వం, సౌభ్రాతత్వం, రిజర్వేషన్లు అందించిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్, భారతదేశ అస్తిత్వపు ప్రతీకగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మెన్ రోజా బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి, స్థానిక పాత బస్టాండ్ వద్ద విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని రచించి మనిషిని మనిషిగా చూడాలని పరితపించిన గొప్ప మానవతావాది, చిన్న రాష్ట్రాల స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగయ్య, శ్రీధర్ రెడ్డి,దళిత నాయకుడు ప్రేమనందం, అఖిల్, ప్రజా సంఘాల నాయకులు దుర్గాప్రసాద్, అశోక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.అశోక్ మాట్లాడుతూ.. అసమానతల అంతమే అంబేద్కర్‌కి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఆ మహనీయుడు తన జీవితమంతా కుల వివక్షకు వ్యతిరేకంగా అంటరానితనం నిర్మూలన కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడినారని కొనియాడారు. అసమానతలకు వ్యతిరేకంగా అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, నాయకులు దత్తు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాతబస్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ భారత దేశంలోనే అతి పెద్ద గొప్ప వ్యక్తిగా పేరుపొందిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం వలన ఎన్నో కోట్ల మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. ఆయన ఆశయాల కోసం, ఆలోచన విధానం కోసం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ జిల్లాధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. భారత దేశంలో రాజ్యాంగ ఫలాలు అందరికి అందిన రోజే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం వేలాది ఏండ్లుగా అణచివేతకు గురైనా అణగారిన వర్గాల రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ యువ జన సమితి జిల్లా అధ్యక్షుడు పాండు, మల్లేష్ నాయకులు శశికాంత్, సాయి వరాల, రాము, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అస్థబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కుల రహిత సమాజం కోసం అహర్నిశలు కృషిచేసిన మహెూన్నతపు నేత అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, శ్రీనివాస్, బాల్రాజ్ కిరణ్‌కుమార్ అరుణ్ కుమార్ విశాల్, పవన్ కుమార్, ప్రేమ్ కుమార్, రాజు, సాయి, చలపతి, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేలోని అంబేద్కర్ విగ్రహానికి సుప్రీంకోర్టు న్యాయవాది ఎంఏ ముఖిమ్ నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలు అనిర్వ చనీయమన్నారు. ఆ మహనీయుని అడుగుజడల్లో నిలుస్తూ, దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గొంగులూరి ప్రభు, టీజేఏసీ జిల్లా కార్యదర్శి కొత్త గొల్ల సతయ్య యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ ఇలియాస్ షరీఫ్,మునిపల్లి రమేష్, ఉస్మాన్, సోమశేఖర్ యాదవ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సదాశివపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.అశోక్ మాట్లాడుతూ.. అసమానతల అంతమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం, పేదలందరికీ విద్యా వైద్యం, హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆ సంఘం మండలాధ్యక్షులు మల్లేశం, మండల పట్టణ కార్యదర్శులు మహేష్, సుధాకర్, నాయకులు శ్రీనివాస్, ఆనంద్, నరేష్, ఆనందం, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి భూషణం పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట, అందోల్‌లోని అంబేద్కర్ విగ్రహాలకు ఎస్ఎఫ్ఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు విష్ణు, రాజు, వంశీ, అనిల్ జోగిపేట కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, నాయకులు లక్ష్మీనారాయణ, యాదయ్య రమేష్, పోచయ్య మాజీ ఏఎంసి చైర్మన్ నాగభూషణం, మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, ఎ.శంకరయ్య, మొగులయ్య, గోపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని మేళాసంఘం, కంకోల్, లింగంపల్లి, మల్లికార్జునపల్లి గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. మేళాసంఘం గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయుడు, టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఫిరంగుల గోపాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులు అని అన్నారు. ఆయన సేవలను కొనియాడుతూ.. ప్రతీ ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు, గ్రామ నాయకులు, దళితులు పాల్గొన్నారు.

హత్నూర : భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయమ్మొల్ల నర్సింగ్ రాజ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని గుండ్లమాచునూర్, ముచ్చర్ల, నస్తీపూర్,బోర్పట్ల తదితర గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల, మత, వర్గ, వర్ణ విభేదాల నిర్మూలన కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ముత్యాలు, శంకరయ్య, మల్లేశం, బిక్షపతి, శంకరయ్య, కిష్టయ్య, కిషన్‌రావు, శ్రీశైలం, నగేష్, నగేష్, వెంకటేష్, శంకర్, బాలలింగం, రవీందర్ సతీష్, దుర్గాప్రసాద్, వినయ్, మల్లేష్, పవన్, కళ్యాణ్ పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని న్యాల్కల్, మెటల్ కుంట గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అని.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెటల్‌కుంట తిరుపతి రెడ్డి, సామెల్, అశోక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కోహీర్ : మండలంలోని బిలాల్పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ, గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. సామాజిక న్యాయం, బహుజనులకు రాజ్యాధికారం కోసం నిరంతరం కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అనిల్ సామెల్, బాబు కిరణ్, రాజు, కిష్టయ్య, రమేష్, శేఖర్, మల్లేష్, అశోక్, నర్సింలు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-పటాన్‌చెరు

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్బీఈఎంఎస్), ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ స్టూడెంట్స్ ఫోరమ్ (ఐపీఏ-ఎస్ఎఫ్)ల సంయుక్త సౌజన్యంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం హఠాత్తుగా ఒక మనిషి కుప్పకూలినప్పుడు (కార్డియోపల్మనరీ రిససిటేషన్ - సీపీఆర్) నిర్వహించాల్సిన ప్రక్రియపై విద్యార్థులకు వర్చువల్‌గా శిక్షణనిచ్చారు. ఈ దేశవ్యాప్త ప్రజా అవగాహనా కార్యక్రమంలో పాల్గొనేవారికి సీపీఆర్ శిక్షణ ఇవ్వడమేగాక, ప్రాణాలను రక్షించే సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు. సీపీఆర్ అనేది గుండె కండరాలపై ఒత్తిడిని వర్తింపజేయడం ద్వారా సరైన వైద్య సహాయం పొందేవరకు ఒక వ్యక్తి జీవితాన్ని నిలబెట్టడానికి ఉపయోగించే ఒక ముఖ్యమైన సాంకేతికత. శిక్షణ పొందిన వైద్యుడు సీపీఆర్ చేయడంపై వివరణాత్మక సూచనలను అందించారు. దీనిని నేర్చుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలను జారీచేశారు.ఈ ఆన్లైన్ సెషన్లో గీతం ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని, సీపీఆర్ గురించి విలువైన జ్ఞానాన్ని పొందారు.

గీతంను సందర్శించిన నార్త్ ఫ్లోరిడా విశ్వవిద్యాలయ డీన్..

నార్త్ ఫ్లోరిడా విశ్వవిద్యాలయంలోని కాలేజ్ ఆఫ్ బిజినెస్ డీన్ రిచర్డ్ బుటిమర్ బుధవారం హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, అక్కడ ఉన్నత విద్యన భ్యసించడానికి గల అవకాశాలను వివరించారు. నార్త్ ఫ్లోరిడా వర్సిటీ నిర్వహిస్తున్న కోర్సులు, నాటి వ్యవధి, ఫీజు, చదువుతూనే సంపాదించే అవకాశాలు, కోర్సు పూర్తయ్యాక శిక్షణ, పనిచేయడానికున్న వ్యవధి, ఉద్యోగావకాశాలు వంటి పలు అంశాలను విడమరిచి చెప్పారు. దీనికి అదనంగా తమ వర్సిటీ ఉన్న జాక్సన్విల్లే పట్టణంలో నెలకొని ఉన్న అంతర్జాతీయ షిప్పింగ్, ఫిన్టాక్ కంపెనీలు, అక్కడ నివసిస్తున్న భారతీయుల గురించి చెప్పారు. 10ం2ం3 విధానంలో చదివే భారతీయ విద్యార్థులకు యూఎస్ మాస్టర్స్ డిగ్రీలో చేరడానికి వారు చదివిన సబ్జెక్టులు, క్రెడిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని బుటిమర్ తెలిపారు. అస లైన ధ్రువీకరణలు సమర్పించడం ద్వారా ఇమ్మిగ్రేషన్, వీసా వంటి సమస్యలను అధిగమించొచ్చన్నారు.యూస్ లోని అధిక ఫీజుల కంటే కెరీర్ అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రాముఖ్యతను ఐఎంఎఫ్ఎస్ కన్సల్టెంట్ సంస్థ దక్షిణ భారత డైరెక్టర్లు అజయ్ కుమార్ వేములపాటి నొక్కిచెప్పారు.

అక్రమ నిర్మాణాల జోరు..

మురుగు నీటి నాలాపై రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలో అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు బిజీబిజీగా ఉండడంతో.. ఇదే అలుసుగా చూసుకొని గత కొంత కాలంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ముఖ్యంగా బొల్లారంలోని కిష్టంకుంటలో మురుగుకాలువ పై ఇప్పటికే ఎన్నో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. దానికితోడు గత ఇరవై రోజుల నుంచి యథేచ్ఛగా తిరగి అనేక అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని చెబుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు స్పందించి.. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY

S.O.P.No. 13 of 2023

Between:-

Smt. M. Mercy Varoodhini ...Petitioner

AND

Joshua Samuel and others ...Respondents

NOTICE

To

To whomsoever it may concern ...Respondents

Whereas, the petitioner filed the above petition for grant of Succession Certificate in favour of the petitioner empowering her to receive death benefits of Late Sunil George S/o Late George Samuel. The said case is now stands posted on 14-12-2023 for appearance of anyone who has objection for granting Succession Certificate in favour of the petitioner.

If any person or persons have any objections or claims in the above case are directed to appear in person or through counsel on 14-12-2023 before the Hon'ble Senior Civil Judge at Sangareddy at 10.30 a.m., or else the above case shall be decided on merits as per law.

(By order of the Court)

(P. NARSIMLU)

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY

A.S.No. 2 of 2023

Between:-

M/s. Vijay Iron Foundry Pvt. Ltd., Rep. by its M.D. Suresh Kumar Singhal ...Appellant

AND

B. Manohar Reddy ...Respondent

NOTICE

To

B. Manohar Reddy S/o. Reddy, aged about 58 years, Occ: Business, C/o. Vijay Rubber Products, IDA Miyapur, Bollaram, Jinnaram Mandal, Sangareddy District. ...Respondent

Whereas, the appellant filed the appeal suit vide A.S.No.2 of 2023 on the file of the Hon'ble II Addl. District Judge at Sangareddy against you, aggrieved by the Judgment and decree passed in O.S.No.26 of 2010 by the Hon'ble Senior Civil Judge at Medak and the said appeal suit is now stands posted on 28-12-2023 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble II Addl. District Judge at Sangareddy on 28-12-2023 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)

(C. NARSING RAJ)

Advocate, Sangareddy

నవతెలంగాణ
మెదక్
3
గురువారం 07 డిసెంబర్ 2023 www.navatelangana.com

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-కౌడిపల్లి

నేడు తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ ఆదేశాల మేరకు మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై టపాకాయలు కాల్చుతు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అందరికి అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మల్లగోని వీరేశం గౌడ్, కూరగాయల రాములు, ఏసు, శేఖర్, ప్రేమ్, విజయ్, గౌర్రె లక్ష్మణ్, సామెల్, ఫయాజ్, ఇట్టబోయిన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసును ఛేదిస్తాం



- మెదక్ డీఎస్పీ ఫణిందర్

నవతెలంగాణ-కొల్చారం

ఇటీవల ఎనగండ్ల గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగిన కేసును త్వరలోనే ఛేదిస్తామని మెదక్ డీఎస్పీ ఫణిందర్ అన్నారు. బుధవారం మండలంలోని ఎనగండ్ల ఎల్లమ్మ ఆలయంలో గత రెండు రోజుల క్రితం చోరీ జరిగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం డీఎస్పీ విలేకరులతో మాట్లాడారు. చోరీల నియంత్రణకు పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎల్లమ్మ ఆలయంలో జరిగిన చోరీలో భాగంగా ఆలయ హుండీని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి కొంతమేర నగదుతో పాటు ఆలయ సామాగ్రిని దొంగిలించినట్లు తెలిపారు. ఇప్పటికే క్లూస్ టీం ద్వారా పూర్తి ఆధారాల సేకరిస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లో నిందితులను పట్టుకుని రిమాండ్ చేస్తామన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులకు తెలపాలని సూచించారు. డీఎస్పీ వెంట కొల్చారం ఎస్సై మహ్మద్ గౌస్, క్లూస్ టీం సిబ్బంది లక్ష్మీకాంత్, శ్రీధర్, కానిస్టేబుల్ మహేష్‌లు ఉన్నారు.

సర్పంచ్ పీఠం ఎవరిని వరించనున్నదో?

- త్వరలోనే సర్పంచుల ఎన్నికలు
- ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆశావాహులు



నవతెలంగాణ-నిజాంపేట

అతి త్వరలోనే రానున్నవి సర్పంచుల ఎన్నికలని గ్రామాలలోని నాయకులు చర్చించుకుంటున్నారు. నిజాంపేట సర్పంచ్ పదవి కోసం ఎందరో ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రమైనప్పటి నుంచి నిజాంపేట గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని , ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కాలేజ్, బస్టాండ్, కస్తూర్బా హాస్టల్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం ఇలాంటివి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ చేత మంజూరు చేయించి అభివృద్ధి చేసుకోవాలని నాయకులు తహతహలాడుతున్నారు. ఇప్పుడైనా ఒక మంచి నాయకున్ని ఎన్నుకొని నిజాంపేటను అభివృద్ధి బాటలో నడిపించాలనే తపనతో ఇప్పటి నుంచి కొందరు తెరచాటు రాజకీయాలు నడిపిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఈసారి నిజాంపేట గ్రామ సర్పంచ్ రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. ఒకరికి మించి ఒకరు ప్రణాళికలతో సిద్ధమవుతున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు అధిక ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. అధికార పార్టీ నాయకులను ఎన్నుకున్నట్లయితే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని చర్చించుకుంటున్నారు. ఈ ఎన్నికలలో అధికంగా డబ్బు ప్రభావం చూపే మార్గాలు కనిపిస్తున్నాయి. డబ్బు ఎవరైతే బాగా ఖర్చు పెడతారో వారే గెలిచే సూచనలు కనిపిస్తున్నాయి. ఎప్పుడైనా కానీ నిజాంపేట గ్రామ ప్రజలు డబ్బులను చూసి ఓటేయరని సరైన నాయకున్ని ఎన్నుకుంటున్నారని పలువురు తమతమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నిజాంపేట మండల కేంద్రంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతున్నది. నిజాంపేట సర్పంచ్ పీఠం ఎవరిని వరించునోనని నిజాంపేట గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.

సబ్ స్టేషన్ వరకు రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ- నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రం నుంచి వరంగల్ జిల్లా హసన్పర్తి వరకు వేల కోట్లతో జాతీయ రహదారులను నిర్మిస్తున్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని మదరస హాస్టల్ నుంచి అంబేద్కర్ కాలనీ వరకు డివైడర్ వేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. అలా కాకుండా పెట్రోల్ పంపు నుంచి సబ్ స్టేషన్ వరకు రోడ్డు డివైడర్లను ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలు తగ్గుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని నిజాంపేట మండల కేంద్రం దినదిన అభివృద్ధి చెందుతున్న తరుణంలో డివైడర్లు ఎక్కువ దూరం వేస్తే వాహనదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందంటున్నారు. అలా వేయని పక్షంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోర్‌లైన్ వేసినట్లయితే ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు డివైడర్లను పొడిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ పనులను బుధవారం ఎమ్మెల్యే సునీత రెడ్డి సందర్శించి పరిశీలించారు . విశాలమైన ప్రదేశంలో చెరువు గుట్టల మధ్య అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించడం పట్ల ఈ ప్రాంతం పుణ్యక్షేత్రంగా మారనుందని తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, కౌన్సిలర్‌లు అశోక్ గౌడ్, రామ్ చందర్, బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి, నాగేష్, బాల్రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జ్ఞానేశ్వర్, అయ్యప్ప స్వాములు ఉన్నారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి

అనుమానస్పదంగా యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేట మండల కేంద్రంలో నేషనల్ హైవే పక్కన విష్ణు సిమెంట్ పైపుల కంపెనీలో మహారాష్ట్రకు చెందిన మారుతి (24) అనుమానాస్పద స్థితిలో పరిశ్రమలోని బాత్రూంలో చనిపోయి ఉన్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా తల్లి నిర్మల సోదరుడు రాహుల్ ఇదే కంపెనీలో పని చేస్తూ జీవనం సాగిస్తున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. మృతికి గల కారణం ఇంకా తెలియరాలేదంటున్నారు.

రైతుబంధు వేసేది ఎప్పుడు?

నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషనర్ రైతుబంధు పథకాన్ని నిలిపివేసిన విషయం విధితమే. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన సందర్భంగా వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు వేయాలని రైతులు కోరుతున్నారు. యాసంగి దున్నుకాలకు, ఎరువులకు, విత్తనాలకు, డబ్బులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోతున్నారు. ఒకపక్క రైతుల వడ్ల పైసలు రాలేదని వడ్ల పైసలు అధికారులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని వేడుకుంటున్నారు. మండలంలోని గ్రామాలలో వరి నారుమల్లు పోశారు.

సేరి అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు



- అన్నప్రాసన కార్యక్రమం

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో సేరి అంగన్వాడి కేంద్రంలో బుధవారం అంగన్వాడీ టీచర్ దేవలత ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ దేవలత మాట్లాడారు. గర్భం దాల్చిన మొదలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడి సెంటర్ ద్వారా అందించే ఆరోగ్యలక్ష్మి ఒక పూట సంపూర్ణ ఆహారాన్ని ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. అంతేకాక ఇంటి వద్ద అదనపు ఆహారాన్ని భుజించాలన్నారు. ఇమినైజేషన్లో భాగంగా ఏఎన్ఎం స్రవంతి మాట్లాడారు. ప్రతినెల ఆరోగ్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలన్నారు. రక్తహీనతకు గురికాకుండా ఐరన్ మాత్రలు వేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో అందించే పాలు, గుడ్లు అదనపు ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భవతి ఆరోగ్యంగా ఉండి దేశానికి పండంటి బిడ్డకు జన్మనివ్వాలని కోరారు. తల్లి ఆరోగ్యమే పుట్టబోయే బిడ్డకు శ్రీరామరక్ష లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మంజుల గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సునీతారెడ్డిని సన్మానించిన కుమ్మరి కులస్తులు



నవతెలంగాణ-కౌడిపల్లి

నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా రెడ్డిని కౌడిపల్లి మండలం కుమ్మరి సంఘం అధ్యక్షుడు కుమ్మరి గంగయ్య ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి కుమ్మరి కులస్తుల కోసం కృషి చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు తమకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వారు కోరారు. కుమ్మరి కులస్తులకు నర్సాపూర్ నియోజకవర్గంలో స్థలం కేటాయించి భవనం నిర్మించాలని తెలిపారు. కుమ్మరుల వృత్తికి పలు సమస్యలపై సునీత రెడ్డికి వివరించారు. కుమ్మరి కులస్తులు కుమ్మరి లక్ష్మణ్, కుమ్మరి మల్లేష్, కుమ్మరి చిన్న గణేష్, కుమ్మరి శ్రీను, కుమ్మరి పెద్ద నగేష్, సంఘం సభ్యులు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-మర్కుక్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహానియుల ఉత్సవాల కమిటీ చైర్మన్ జాలని యాదగిరి, సర్పంచ్ ఎర్రబాబు అశోక్ అన్నారు. బుధవారం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్, జాలని యాదగిరి, మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యం అయిందని, విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చున్నారు. అంబేద్కర్ బాటలో యువత, ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, ఉత్సవాల కమిటీ సభ్యులు కనకరాజు, కృష్ణ,గ్రామ కోఆప్షన్ సభ్యులు గుడాల శేఖర్, బీఆర్ఎస్ గ్రామాదక్షులు, గ్యార మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాదగిరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, నాయకులు గ్యార శ్రీశైలం, తోట సత్తయ్య, జయరామ్ తదితరులున్నారు.

గ్రామాల్లోకి బస్సు రావాలి



- దామండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్
- 19 మంది సర్పంచులకు 8 మంది సర్పంచుల హాజరు
- చిట్కుల్లో 10వ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి
- పెరటి కోళ్ల కోసం డిడిలు కట్టి సంవత్సరం దాటిన కోళ్లు ఇయ్యరా..

నవతెలంగాణ-చిలిపిచేడ్

విద్యార్థులు స్కూళ్లు, కళాశాలలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని వైస్ ఎంపీపీ విశ్వంబర్ స్వామి ఆర్టీసీ అధికారులపై మండిపడ్డారు. ఎంపీపీ అధ్యక్షతన బుధవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ విశ్వంబర్ స్వామి మాట్లాడుతూ.. జోగిపేట నుంచి సోమక్కపేట్ కౌడిపల్లికి బస్సు వేశారని, ఆ బస్సు కూడా కొన్ని రోజులే నడిచిందన్నారు. ప్రస్తుతం బస్సు సౌకర్యం లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు విద్యార్థులు కళాశాలకు వెళ్లాలంటే జోగిపేట్, కౌడిపల్లి లకు వెళ్లి అక్కడి నుంచి పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బస్సు రాకపోవడంతో విద్యార్థులు కళాశాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందుల పడుతున్నారన్నారు. సోమక్కపేట నుంచి శిలాంపల్లి గేటు వరకు ప్రతిరోజు విద్యార్థులు నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందన్నారు. విద్యార్థులకు అనుగుణంగా బస్సు సౌకర్యాన్ని ఎందుకు కల్పించడం లేదంటూ ఆర్టీసీ అధికారులపై వైస్ ఎంపీపీ మండిపడ్డారు. చిట్కుల్, కస్తూరిబా విద్యార్థులకు పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని చిట్కుల్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు బోర్డ్ ఎగ్జాం రాయాలంటే రంగంపేటకు వెళ్లాల్సి వస్తుందని, ఈ సంవత్సరం చిట్కుల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన అకోరారు. అజ్జమర్రికి నైట్ హాల్ట్ బస్సు వేయాలని కో ఆప్షన్ మెంబర్ షఫీ, సర్పంచ్ పరుశరాం రెడ్డిలు కోరారు. మండలం నుంచి పెరటి కోళ్ల కోసం 32 మంది డిడీలు కట్టి సంవత్సరమైనా ఇంకా పెరటి కోళ్ల రాలేవని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆర్టీసీ అధికారి, వెటర్నరీ అసిస్టెంట్ సురేష్, సిఆర్పి రాజశేఖర్‌లు పై అధికారుల దృష్టికి తీసుక వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశిప్రభ, తహసీల్దార్ ముసాదిక్, ఎంపిఓ రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు















నవతెలంగాణ-మెదక్

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మెదక్ కలెక్టరేట్లో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ ఇతర అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి కృషి చేశారని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ యునుస్, బలరాం, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతీ ఒక్కరికీ ఆదర్శప్రాయుడని బీఆర్ఎస్ పార్టీ మెదక్ పట్టణ అధ్యక్షుడు యం. గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శమన్నారు. ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు అంబేద్కర్ అని, భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. రాజ్యాంగ శిల్పి, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అంబేద్కర్ అని తెలిపారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, సమీ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమ్మార్, నాయకులు రాగి అశోక్, మోచి కిషన్, మోహన్, జుబేర్, ఫాజిల్, ప్రసాద్, కసాపురం కిరణ్, మహేష్, సాయిబాబా, రాజు, లక్ష్మణ్ భువనచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి గ్రామస్తులు మాల మహానాడు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా సబ్ స్టేషన్‌లో ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంజా మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే భారతదేశం పరిపాలన కొనసాగుతుందన్నారు. ఆయన చేసిన సేవలు అన్ని సబండ వర్గాలకు సమానంగా ఆర్థిక సమానత్వాలు కలిగి ఉండాలని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య, మారుతి, వై వెంకటేశం, నసీరుద్దీన్, డి బిఎఫ్ సంజీవ్, టంకరి లక్ష్మణ్, గరుగుల శ్రీనివాస్ బండారి ఎల్లం, ఉప సర్పంచ్ బాబు, వెంకటేష్ గౌడ్ , శ్రీకాంత్, ఉద్యోగస్తులు ఏఈ గణేష్ ,సబ్ ఇంజనీర్ స్వామి, లైన్ ఇన్స్పెక్టర్ ముని రాజు, లైన్మెన్ రమేష్, జేఎల్ఎం బాలయ్య ,దేవరాజ్, స్వామి, భూమయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కే.వెంకటాపూర్‌లో..

మండల పరిధిలోని కే వెంకటాపూర్‌లోని గ్రామపంచాయతీ ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆర్థికంగా ఎదగాలని కలలుగన్న మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం అన్ని కులాలు, మతాల వారికి సమన్యాయం జరగాలని పోరాటం చేసిన మహా వ్యక్తి అన్నారు. పౌరులకు హక్కులు చట్టాలు పలు అంశాలను క్షుణ్ణంగా రాజ్యాంగంలో పొందుపరచబడినాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అక్కల దుబ్బరాజు, రాజేందర్, ఉప సర్పంచ్ శేఖర్, వార్డు మెంబర్లు దుబ్బాక ఎల్లా గౌడ్, అక్కల రాజు, జనగామ స్వామి, ఎల్లం, గ్రామ యువకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కవిత, స్వాతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-కౌడిపల్లి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 67 వర్ధంతి బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఏసు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రమోద్, రాజు, శ్రీనివాస్, శేఖర్, అనిల్, విజయ్, నిరంజన్, భూషణం, సంజీవ్, జైపాల్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలపక్ష నాయకులు నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు బాబాసాహెబ్ అమర్ రహే అనే ప్రసిద్ధ నినాదం స్ఫూర్తికి అనుగుణంగా అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడన్నారు. ఓటు హక్కును రాజ్యాంగంలో పొందుపరిచిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. ఓటు అనే ఆయుధంతో దేశ చరిత్రని మార్చవచ్చని సందేశాన్ని పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ మాజీ సర్పంచి చిట్టిమెల్ల నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలిఘనపూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు మేకల సాయిలు, మాజీ వైస్ ఎంపీపీ శంకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేశారని కొనియాడారు. బీజేపీ జిల్లా నాయకుడు శ్రీపాల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చిట్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రామచంద్ర రెడ్డి, ఓంకార్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సంజీవులు, దేవయ్య, నాయకులు లెంక రాజు, అవినాష్, బాబు, పోచయ్య, భూపతి, రవి, దాసు, మరల్లి సుదర్శనం, మహబూబ్ అలీ, పాల్గొన్నారు.

రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్: రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజా తీర్పును శిరసావహిస్తున్నట్లు నిజాంపేట్ జడ్పీటీసీ, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పంజా విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. అంతకుముందు బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మెదక్ ఖిల్లాపై కాషాయం జెండాఎగురేయడమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. బీజేపీ ప్రజల్లోకి మరింత చొచ్చుకుపోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. మెదక్ పట్టణంలో నివాసం ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో బీజేపీ కార్యకర్తలను బలోపేతం చేస్తామని, ఊరూరా తిరిగి భరోసా కల్పిస్తామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల యుద్ధంలో పాల్గొనేందుకు సిద్ధం కావాలని తెలిపారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసెందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు ధైర్యాన్ని కోల్పోవద్దని, మరింత ఉత్సాహంగా ముందుకెళ్ళాలన్నారు. అధికారం లేకున్నా ప్రశ్నించే గొంతుకగా ఉంటామన్నారు. మెదక్ శివారులోని నిజాం షుగర్ తెరుపించడం, 317 జీవో మార్పు వంటి మేనిఫెస్టోపై పోరాడాలన్నారు. మెదక్-పటాన్‌చెరు మెదక్ రైల్వే లైన్ ప్రతిపాదన విషయంలో కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ప్రయత్నం చేస్తామన్నారు. మెదక్ ఎమ్మెల్యేగా గెలిచిన రోహిత్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రతిపక్ష హోదాలో ప్రజల పక్షాన కొట్లడుతామన్నారు. విద్య, వైద్యంలో మెదక్ జిల్లా ఎంతో వెనుకబాటులో ఉందన్నారు. గత ఎన్నికలకు ఇప్పటి ఎన్నికల్లో మెజార్టీ పెరిగిందన్నారు. ప్రజల్లో బీజేపీకి ఆదరణ పెరుగుతుందన్నారు. ఎన్నికల్లో బీజేపీ పార్టీ కోసం తనకోసం పనిచేసిన జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు నందారెడ్డి, రంజిత్ రెడ్డి, ఉదయ్ కుమార్, వీణ తదితరులు పాల్గొన్నారు.

టీపొడితో అంబేద్కర్ చిత్రం





నవతెలంగాణ-గజ్వేల్

భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా టీ పొడితో అంబేద్కర్ చిత్రాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రధాత మహానుభావుడు, ప్రపంచ మేధావి, న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, "భారతరత్న" డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి, అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రధాత అన్నారు.

నెరవేరని అంబేద్కర్ ఆశయాలు

సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొమురయ్య

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



దేశంలో పేదరికాన్ని రూపు మాపలని దళితులు మైనారిటీలు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొహెడ కొమురయ్య అన్నారు. బుధవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రాసిన కన్నకలలు నేటికీ నెరవేరలేదని అంబేద్కర్ ఆశయాలను సాధించేవరకు భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుడు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం రాజు కుమార్, సీపీఐ మండల నాయకులు పోదిల కుమారస్వామి, అయిలేని మల్లారెడ్డి, ఎండి అక్బర్, మ్యాకల సంపత్, పెట్టుగడి గణేష్, దండుగుల ఎల్లయ్య పాల్గొన్నారు.

అణగారినవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్







నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పేదరికంలో పుట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నతమైన విద్యను అభ్యసించి రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన గొప్ప విద్యావంతులని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు చూపుతో బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలని, అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలంతా ఒకటేనని, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఎలా ఉన్నాయో చట్టసభల్లో కూడా అలాంటి రిజర్వేషన్లు ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచారన్నారు. రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి రావాలంటే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యా, ఆర్థికంగా, రాజకీయపరంగా యువత ముందుకు వెళితేనే చట్టసభల్లో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, మాజీ ఎంపిటిసి ఎండీ హసన్, కౌన్సిలర్ వల్లపు రాజు, వెన్నరాజు, పోతుగంటి బాలయ్య, బూరుగు కిష్ట స్వామి, బి కే నాయక్, శ్రీకాంత్ రెడ్డి, బెజ్జంకి బాబు, పచ్చిమట్ల రాధక్క, గడిపే రమాదేవి, బోయిని కమలమ్మ, నాయిని రజిత సంఘ కుమార్, పిల్లి తిరుపతి పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట : మండల కేంద్రంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఆ మహనీయుడు కలలు కన్న రాజ్యం రాలేదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ముందుకు కదలాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందూరి ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, చింతల బాలరాజు, గిరిజన నాయకులు గుగులోత్ రాజు, పత్తిపాక త్రిమూర్తి, కాశబోయిన రవి, నాకీర్తి మునిరాజ్, చొక్కం గణేష్, సారయ్య, గంగారపు కొమురయ్య, దేవునూరి రాజు, దాసరి కృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు దిక్సూచిలా నిలిచిందని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీపీ లింగాల నిర్మల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి దినోత్సవానికి సర్పంచ్ మంజుల, ఎంపీపీ నిర్మల హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అయనకు మనం అర్పించే ఘనమైన నివాళులన్నారు. మండలంలోని అయా గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తా వద్ద..

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ, అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ-దుబ్బాక : ప్రపంచ మేధావి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చూపిన బాటలో ప్రతీ ఒక్కరు నడవాలని మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నవతెలంగాణ-సంగునూరు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకుని మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట : అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ సిద్దిపేట ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు సందులపురం రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ దళితుల కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మించింది మొదలు మరణించేదాకా ఎన్నో అవమానాలు భరించి దేశం కోసం కృషి చేశారన్నారు. ప్రతి జీవికి జీవించే హక్కును డాక్టర్ బాబాసాహెబ్ కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అబేద్కర్ వర్ధంతిని మండలంలోని మామిడియాల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీడి కంటి స్వామి ఎడ్ల కరుణాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులన్నారు. భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఆయన చెక్కిన రాజ్యాంగ శిల్పంలో ప్రపంచ మానవతా సూత్రాలన్నీ ఇమిడి ఉన్నాయన్నారు. లౌకిక భావన, ప్రజాస్వామ్య వ్యవస్థలలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను భారత ప్రజలకు లభించడానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. ఆయన విశుద్ధంగా, వినిర్మలంగా, ద్వేషరహితంగా జీవించారు. అదే జీవన విధానం అందరికీ ఆచరణీయమన్నారు. ఆయన సిద్ధాంతాలైన కుల నిర్మూలన, అస్పృశ్యతా నివారణ, ఆర్థిక సమత, మానవ హక్కులు, బహుజన సాధికారితలను సాధించడానికి మనందరం ముందుకెళ్ళాల్సిన చారిత్రక సందర్భం అని కొనియాడారు. అంబేద్కర్‌కు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు ఉన్నాయన్నారు. అంతరాలు లేని భారతీయ సమాజ కోసం పరితపించి భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంట పరమేష్, మన్నే మల్లేష్, ఎడ్ల రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : అసమానతలు లేని సమాజం నిర్మించడమే అంబేద్కర్‌కి అసలైన నివాళి అని దాసరి ఏగొండ స్వామి, తుమ్మ శీను,పొన్నాల కుమార్, నీరుడి స్వామి, శివకుమార్, బ్యాగరి వేణు అన్నారు. గురువారం గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పునాదులపై జాతిని గాని నీతిని గాని నిర్మించలేమని కుల ఆధారిత సమాజాన్ని కూలదోసి అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలనే అంబేద్కర్ లక్ష్య సాధన కొరకు పోరాడదామన్నారు. అణగారిన వర్గాలు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రాణిస్తూ సమాజంలోని అసమానతలు లేకుండా అందరూ ఐక్యంగా అన్యోన్యంగా జీవించినప్పుడే బాబా సాహెబ్ అంబేద్కర్‌కి ఘనమైన నివాళులుగా భావించవచ్చున్నారు. రాజకీయ నాయకులు తమ అవసరాలకు అనుగుణంగా అంబేద్కర్ వాదాన్ని వాడుకుంటూ బహుజనులను వాడుకుంటూ రాజకీయంగా, విద్యాపరంగా బహుజనులను వెనక్కి నెట్టివేస్తున్న పరిస్థితులను గమనించుకోవాలన్నారు. వారి కుట్రలను గ్రహిస్తూ బహుజనులు అన్ని రంగాల్లో రాణించాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు, దూల్మిట్ట,మండల కేంద్రాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను మాల మహానాడు మండల అధ్యక్షులు బొప్ప నాగయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సుందరగిరి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి బొప్ప కనకమ్మ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మిరుదొడ్డి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు రాజు, ఎంపీటీసీ నర్సింలు, జర్నలిస్టు మహేష్‌లు అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో, మండలంలోని చెప్యాలా మల్లుపల్లి ,అల్వాల , లింగుపల్లి, భూంపల్లి అక్బర్పేట కాజీపూర్‌తో పాటు పలు గ్రామాల్లో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వర్ధంతి వేడుకల్లో స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి సమానమైన హక్కును ఓటు రూపంలో కల్పించిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధముల ఉపయోగపడుతుందన్నారు. కుల, మత భేదం లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత అంబేద్కర్ చూపిన ఆశయ సాధనలో ముందుండా లన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు స్వామి, సుదర్శన్, మహేష్, కుమార్, సాయి, రాజు, చంద్రం, కిరణ్, నర్సింలు పలువురు పాల్గొన్నారు

నవతెలంగాణ-తొగుట : ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచిపోయారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా తొగుటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విజ్ఞాని అని, ఎన్నో గ్రంథాలను చదివారని, ప్రపంచలోని రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యాయనం చేసిన ఘనత ఆయానికే దక్కుతుందన్నారు.. ఆపద్ధర్మ సీఎం కేసీఆర్ సచివాలయంలో అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్ఫూర్తిగా నిలిచారన్నారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం కేసీఆర్ సచివాలయంకు అంబేద్కర్ నామకరణం చేశారని చెప్పారు. పార్లమెంటుకు సైతం అంబేద్కర్ పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్లు తోయేటి ఎల్లం, గంగనిగాళ్ల మల్లయ్య, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, ఎంపీటీసీలు సుతారి లలిత రమేష్, వేల్పుల స్వామి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు సుతారి రమేష్, నర్సెట్టి మల్లే శం, మంగ నర్సింలు, మంగ యాదగిరి, నందారం నరేందర్ గౌడ్, నంట పర మేశ్వర్ రెడ్డి, సుభాష్, చంద్రం, తగరం అశోక్, చిప్ప నర్సింహులు, చెరుకు లక్ష్మారెడ్డి, బోయిని శ్రీనివాస్, కర్ణాకర్, బోయిని బాలరాజు, భాను చందర్, నర్సింహులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు : ప్రపంచ మేధావులలో అస్తమించని మేధా సూర్యుడు డా.అంబేద్కర్ అని బీఆర్ఎస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహనీయునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అణచి వేయబడిన ప్రజల కాలరాసిన హక్కులను తిరిగి లిఖించి, జీవితాలకు నూతనోత్సాహాన్ని కల్పించారన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించి నవభారత నిర్మాతయైన డా బీ.ఆర్.అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి చెందుతుందని ఆర్టికల్ 3లో పొందుపరిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన కృషి వల్ల ఈనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆ మహనీయున్ని ఎప్పటికీ మరువరని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తడకమడ్ల శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గుడుమల్ల రాజలింగం, వార్డు సభ్యులు ఇటబోయిన శేఖర్, కొలను రఘు, ముత్యం, ఏఎంసి డైరెక్టర్ సుధాకర, యూత్ విభాగ నాయకులు ఆనంద్, అనిల్, శివరామకృష్ణ, అంబేద్కర్ యువజన నాయకులు ఎల్లయ్య కిష్టయ్య ఉన్నారు.

నవతెలంగాణ-కోహెడ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుకలను పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రదాత, దేశ పాలనా మార్గదర్శకాల విధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు గొప్పవన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మయ్య, వరికోలు ఎంపీటీసీ బోయినీ నిర్మల జయరాజ్, మాజీ సర్పంచ్ లు శెట్టి సుధాకర్, గొరిట్యాల లక్ష్మణ్, ప్రతాప్ రెడ్డి, మంద రాజయ్య, వేల్పుల వెంకట స్వామి, బీనవెని రాకేశ్ , బందెల బాలకిషన్, భైరి సుధాకర్, గూడ స్వామి, జాలిగం శంకర్, గుడిపాటి లింగారెడ్డి, ముంజ తిరుపతి, రాగుల శ్రీనివాస్, మహ్మద్ శంశిర్, పిడిశెట్టి రాజు, మంద కిష్టయ్య, గోవిందు సురేష్, ఎరవెల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

డీడబ్ల్యూజేఏసీ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని దళిత వర్కింగ్ జర్నలిస్టల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డీడబ్ల్యూజేఏసీ జిల్లా నాయకులు మంద రమేష్, నియోజకవర్గ కార్యదర్శి ముల్కల హరీష్, ముఖ్య సలహాదారు కొంకటి జితేందర్, కార్యవర్గ సభ్యులు వేల్పుల సంపత్, పొన్నాల రవీందర్, రాగుల సతీష్, నంగునూరి కిరణ్, వేల్పుల సామ్యూల్, శ్రీకాంత్, చిట్యాల పర్శరాములు, చిట్యాల రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్ : భారతదేశంలో మనుషులందరూ సమానమేనని కుల మత జాతి వర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆరేపల్లి సర్పంచ్ కరుణాకర్, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు బ్యాగరి స్వామి అన్నారు. బుధవారం రాయపోల్ మండల పరిధిలో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. అన్ని గ్రామాలలో పాఠశాలలలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దిశా నిర్దేశంతోనే ఈ దేశ పరిపాలన నడవడిక కొనసాగుతుందని అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటన్నారు. ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని అన్నారు.

మానవులకు హక్కులు, చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్‌దే అన్నారు. అంబేద్కర్ సేవా సమితి ఉపాధ్యక్షులు పుట్ట బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పుట్ట రజినీకాంత్, సభ్యులు స్వామి, బాలకృష్ణ, శివకుమార్, కరుణాకర్, విక్రమ్, అజయ్, శ్రీకాంత్, రాజు, వంశీ, సాయికుమార్, లింగం, గణేష్ భాస్కర్ నరసింహులు స్వామి పాల్గొన్నారు.





















నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

సిద్దిపేట ట్రాఫిక్ ఎస్సై వినయ్ సాగర్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రయాణం కొనసాగించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఎస్సై వినయ్ సాగర్ సూచించారు. బుధవారం పాత బస్టాండ్ వద్ద సిబ్బందితో కలిసి ఎస్సై వాహనాలను తనిఖీ చేయగా హెల్మెట్ ధరించకుండా లైసెన్స్ లేని వారిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోరాదని అన్నారు. వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని లేనిచో వారికి తగిన జరిమానా విధిస్తామన్నారు. అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడప రాదని, బైక్‌పై త్రిబుల్ రైడింగ్ చేయారాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపితే చట్టరీత్య తల్లిదండ్రులు బాధ్యులని, సెల్ ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది మహేష్, పి. మల్లేశం, వి. మల్లేశం, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా రుణం తీర్చుకున్నాం

- టీపీసీసీ సెక్రటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా రుణం తీర్చుకున్నామని టీపీసీసీ సెక్రటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని నియమించడంతో స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల నుంచి అరాచక, బానిసత్వ పాలన అంతం అయ్యిందని అన్నారు. ప్రజలు కోరుకున్న, ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతో సాధ్యమవుతుందనీ అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరస్తుందని, తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ శాసనసభ పక్ష నేతగా ప్రకటించినందుకు అధిష్టానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఒక పథకం అందేలా రూపకల్పన చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకున్నారని, వారి కోరిక నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, జంగిర్, బిక్షపతి, వెంకట్ రెడ్డి, లక్ష్మి నారాయణ, అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సుబిక్ష పాలన రాబోతుంది



నవతెలంగాణ-అక్కన్నపేట : 10 ఏళ్ల దొరల పాలన అంతం అయిందని, కాంగ్రెస్ సుబిక్ష పాలనా రాబోతొందని యూత్ కాంగ్రెస్ అక్కన్నపేట మండలాధ్యక్షులు పాంద్రాల దాము బుధవారం పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ అభివృద్దిలో వెనుకబడిందని, త్వరలో పొన్నం పాలన చూడబోతున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రభాకర్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు వార్తలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటి పనులు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ అంటే గల్లీ పార్టీ కాదని, ఢిల్లీ పార్టీ అని, మారుమూల గ్రామాలకు కూడా తప్పక పథకాలు అందుతాయన్నారు. త్వరలో ప్రజల కష్టాలు తీరుతాయన్నారు.

గజ్వేల్ ప్రజలకు కృతజ్ఞతలు

బీజేపీ రాష్ట్ర నాయకులు గాడి పల్లి భాస్కర్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తరుపున గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలువుతున్నామని బీజేపీ రాష్ట్ర నాయకులు, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి 66 వేల ఓట్లు రావడానికి ప్రజలు ఎంతో కృషి చేశారన్నారు. గజ్వేల్ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. నూతనంగా ఏర్పడుతున్న కొత్త ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యంగా రైతు సమస్యలు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితుల సమస్యలపై కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అధికారం ఉందని తెలంగాణ ప్రభుత్వం అందులో పనిచేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి సంస్థలు పట్టించుకోకపోవడం వల్ల ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు రామచంద్ర చారి, వెంకట్ గౌడ్ ఉన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాడాలి



నవతెలంగాణ-చేర్యాల

అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీపీఎం పార్టీ శ్రేణులు పోరాడాలని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి కొంగరి వెంకట మావో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్, ఎండి ఎజాస్, కొంగరి కృష్ణమూర్తి, తరిగొప్పుల సహదేవులు, యాడారం బ్రహ్మయ్య, చరణ్ పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో ఆడబిడ్డ పెళ్లికి రూ.లక్ష, తులం బంగారం

ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

రాబోయే రోజుల్లో ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం అందిస్తుందని ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని గల వివాహాలు చేసిన లబ్ధిదారులకు 46 మంది కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడ బిడ్డల పెళ్ళికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, ఎంపీటీసీ వేల్పుల స్వామి, సర్పంచ్ తోయేటి ఎల్లయ్య, సిలివేరి జ్యోతి మల్లా రెడ్డి, మంగ రేణుక నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, భూపాల్ రెడ్డి ఉన్నారు.

రైతు సమన్వయ కమిటీ పదవికి రాజీనామా



నవతెలంగాణ-జగదేవపూర్

మండలానికి చెందిన పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్‌కు బుధవారం రాజీనామా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్, హరిశ్‌కు ముందుగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రోటోకాల్ ఇచ్చారని, పార్టీ శ్రేణులతో రైతులతో కలిసి పనిచేసే అవకాశం ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు.

హరీశ్‌రావును కలిసిన పద్మశాలి సంఘం నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాదులోని కోకాపేటలో మాజీ మంత్రి హరీశ్‌రావును సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బూర మల్లేశం, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జోగు బిక్షపతి, చిప్ప ప్రభాకర్‌లు ఉన్నారు.

రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ రాజీనామా



నవతెలంగాణ-బెజ్జంకి

రైతుబంధు సమితి మండల కో ఆర్డీనేటర్ ఒంటేల సంపత్ రెడ్డి తన పదవికి రాజీనామ చేశానని బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తూ రాజీనామ చేస్తున్నట్టు ఒంటేల సంపత్ రెడ్డి వెల్లడిచారు. తనకు సహకరించిన మండల రైతులకు, నాయకులకు, అధికారులకు సంపత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కో ఆర్డీనేటర్ వంగ నాగిరెడ్డి, జిల్లా సభ్యులు అయిల పాపయ్య ఉన్నారు.

పథకాలు అందే విధంగా పని చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలందరికీ పథకాలు అందే విధంగా అందరికీ న్యాయం జరిగే విధంగా పనిచేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కనకయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల ఆశలు నెరవేర్చాలని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించాలని, విద్యారంగంలో కూరుకుపోయినా అనేక సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్య, వైద్యం పేదలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. నూతనంగా ఏర్పడబోతున్న ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో కొందరు యువకులు గతంలో ఫోన్లను పోగొట్టుకున్న వారికి బుధవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో దొంగలించిన వారి నుంచి ఈఎంఐ ద్వారా సమాచారాన్ని సేకరించి చాకచకంగా పట్టుకొని పోలీస్ స్టేషన్లో నలుగురు లబ్ధిదారులకు అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి అవి ఎవరి చేతుల్లో ఉన్నాయని సమాచారాన్ని చాకచక్యంగా ఛేదించి స్వాధీనం చేసుకున్నారు. పోగొట్టుకున్న వ్యక్తులు కళ్యాణ్ సతీష్ పిట్టల హరికృష్ణ యాదగిరిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ గౌడ్ మాట్లాడారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్ నమోదు చేసుకోవాలని అంతేకాక మొబైల్ పోగానే అందులోని ఫోన్ పే, వేరే యూపీఐ యాప్స్, యూపీఐ యాప్స్ యొక్క పిన్ నెంబర్‌ను సులభంగా ఊహించే విధంగా ఉంచుకోవద్దని తెలియజేశారు. ఏఎస్ఐ వాసు రామ్ పాటు మరికొంతమంది పోలీసులు ఉన్నారు.

జిల్లా రైతుబంధు సమితి సభ్యుల రాజీనామా



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా రైతుబంధు సమితి సభ్యులు, ఆయా మండలాల కోఆర్డినేటర్లు ప్రజల తీర్పును గౌరవిస్తూ స్వచ్ఛందంగా వారి పదవులకు రాజీనామా లేఖను బుధవారం జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి సభ్యులు మండల కోఆర్డినేటర్లు పాపయ్య, దుర్గయ్య, సంపత్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, రామ్ రెడ్డి, మల్లేశం, బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆయా మండలాల కోఆర్డినేటర్లు తదితరులున్నారు.

సర్పంచ్ పదవికి రాజీనామా చేయాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

సీపీఎం మద్దతుతో గెలిచిన ఐనాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని ఆ పార్టీ మండల నాయకులు ఉల్లంపల్లి సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో కర్రోళ్ల ఎల్లయ్య అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఐనాపూర్‌లో చెరుకు రమణారెడ్డి పోటీ చేసి గెలిచాడని తెలిపారు. పార్టీ ప్రజా సమస్యలపై సంవత్సరాలుగా పోరాటం చేసి ఐనాపూర్‌లో గుర్తింపు పొందామని, ఆ పోరాటాల ఫలితంతోనే పార్టీ బలపరచడంతో రమణారెడ్డికి ప్రజలు ఓట్లు వేసి సర్పంచ్‌గా గెలిపించారని అన్నారు. రమణారెడ్డి గెలుపు వెనుక సీపీఎం కార్యకర్తల కృషి ఎంతో ఉందని, పార్టీని, ప్రజలను మోసం చేసి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరాడని, బే షరతుగా ప్రజలకు పార్టీకి క్షమాపణ చెప్పి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల నాయకులు తేలు ఇస్తారి,ఐనాపూర్ శాఖ కార్యదర్శులు కానుగుల రాజు, సున్నం యాదగిరి ,పాశం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఎమ్మెల్యేలను కలిసిన చేగుంట ఎంపీపీ



నవతెలంగాణ- చేగుంట

ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ఎన్నికైన సిద్దిపేట నియోజకవర్గ మాజీ మంత్రి, శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావును చేగుంట మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్ బుధవారం బీఆర్ఎస్ కార్యాలయంలో కలిశారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహేష్ పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మతోన్మాద శక్తులు

- రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి
- సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నాయని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజారు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంపై దాడి చేస్తూ రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, మీడియా, ఫెడరలిజంపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. చట్టాలలో మార్పులు తీసుకువచ్చి రైతులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా చట్టాలను తీసుకువస్తూ పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులకు అనుకూల విధానాలను ప్రవేశపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్, రాళ్లబండి చందు,బోయిని మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి బాలస్వామి, అశోక్ పాల్గొన్నారు.

బాలల సైన్స్ కాంగ్రెస్‌లో జాతీయ స్థాయికి విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ భవనంలో జరిగిన ప్రాజెక్టుల ప్రదర్శనలో జిల్లాకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. దామరకుంట పాఠశాల ప్రధానఉపాధ్యాయులు, మర్కుక్ విద్యార్థులు యశ్వంత్, కార్తీక్ చారి రూపొందించిన శీతల పానీయాల డబ్బాలతో వ్యవసాయ క్షేత్రాలకు ఫినిషింగ్, వ్యర్థ ప్లాస్టిక్ నిర్వహణ అనే అంశం జాతీయ స్థాయికి ఎన్నికయిందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ నవంబర్ నెలలో జరిగిన జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌లో రాష్ట్రస్థాయికి నాలుగు ప్రాజెక్టులను పంపించామని తెలిపారు. అందులో నుంచి దామరకుంట విద్యార్థి రూపొందించిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎన్నికయిందని తెలిపారు. విద్యార్థులను, గైడ్ టీచరును అభినందించారు. రాష్ట్రస్థాయి అధికారులు జెడి సర్వీసెస్ మదన్మోహన్, రాష్ట్ర సాంకేతిక ప్రొఫెసర్ మరుపాక నగేష్, శాస్త్రవేత్త అహ్మద్ విద్యార్థులను సర్టిఫికెట్స్‌తో సత్కరించారు. సిద్దిపేట జిల్లా నుంచి జిల్లా సైన్స్ అధికారి, గైడ్ టీచర్ చిన్న బ్రహ్మయ్య, విద్యార్థులు అశ్వంత్, కార్తీక్ చారిలు పాల్గొన్నారు.

రైతుబంధు సమన్వయ సమితి పదవులకు రాజీనామా



నవతెలంగాణ-సిద్దిపేట

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పు శిరసావహిస్తూ తమ పదవులకు రాజీనామా చేశామని, రాజీనామా పత్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శివకుమార్‌కి అందజేశామని సిద్దిపేట జిల్లా రైతు బంధు కోఆర్డినేటర్ వంగ నాగిరెడ్డి తెలిపారు. బుదవారం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పదవికి రాజీనామా చేశారని, కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన రైతు బంధు సమితిని సిద్దిపేట జిల్లా అధ్యక్ష, మండలాలకు కోఆర్డినెటర్లుగా నియమించి గడిచిన గత ఐదు సంవత్సరాలుగా సేవ చేశామని తెలిపారు. ప్రజా తీర్పు శిరసావహిస్తూ నేటి మా అధ్యక్ష, మండల కోర్డినేటర్ పదవులకు రాజీనామా చేశామన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం రైతులను ఏమాత్రం చిన్నచూపు చూడకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, 24గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు కొనసాగించాలని, ప్రతిపక్ష పాత్ర వహిస్తూ, గ్రామాల్లో రైతులకు ప్రభుత్వ అధికారులకు మావంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇల పాపయ్య, రాగుల దుర్గయ్య, మేక సంపత్, చంద్రశేఖర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఒంటెల సంపత్ రెడ్డి, కందుల రాంరెడ్డి, పరకాల మల్లేశం, మట్టె బాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, రాజేశ్వర్ రావు, మద్ది రాజిరెడ్డి, సద్ది కిష్టారెడ్డి, బట్టు సుదాకర్ రెడ్డ, తాడెం రజిత, జిల్లా సమితి సభ్యులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థుల్లో సృజనాత్మకత ఆలోచనలు



నవతెలంగాణ-గజ్వేల్

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సృజనాత్మకత ఆలోచనలు ఎక్కువగా ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకొంటే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని పివి నర్సింహారావు మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ సిఈఓ డాక్టర్ ఎస్.వి సుధాకిరన్ అన్నారు. గజ్వేల్ మండలం రిమ్మనగూడ సమీపంలో గల సురభి దయాకర్ ఫార్మసీ కళాశాల లో కళాశాల సెక్రెటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆదేశాల మేరకు బుధవారం జరిగిన బి.ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు జరిగిన ఫ్రెషర్ డే కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణతో కలిసి ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో వుండి వారి సృజనాత్మక ఆలోచనలను ఉపయోగించుకొని పాఠ్యాంశాలపై పరిజ్ఞానం తెచ్చుకోవాలన్నారు. వారు ఎంచుకొన్న లక్ష్యాలను సాధించడానికి, ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. సీనియర్, జూనియర్ అనే తేడా లెంకుండా విద్యార్థులందరూ స్నేహ భావంతో మెలగాలని సూచించారు. కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని, జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లైతే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కలశాల సెక్రెటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి కళశాలలో అన్ని వసతులు కల్పించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్తమమైన విద్యను అందిస్తున్నారని, ఫార్మా రంగానికి మంచి భవిష్యత్తు ఉందని, ఫార్మసీ విద్యను అభ్యసించిన వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డాక్టర్ శేష ఫణీంద్ర, డాక్టర్ రంగు నిర్మల, డాక్టర్ స్వాతి, చెరుకు నరేష్ రెడ్డి, సౌమ్య, సౌందర్య, ఈశ్వర్, పూజిత, భారతి, బి.అరుణ, కృష్ణ, మజీద్, రాజేశ్వరి, లుబ్న, కే.అరుణ, ప్రవీణ్ కరుణాకర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అనిత, శ్యామల పాల్గొన్నారు.

సీఎంగా రేవంత్‌రెడ్డి ఎన్నికతో కాంగ్రెస్ నేతల సంబరాలు



నవతెలంగాణ-సిద్దిపేట

ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి నియామకంతో సిద్దిపేటలో కాంగ్రెస్ నేతలు బుధవారం సంబరాలు చేసుకున్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి నియామకంతో సిద్దిపేటలోని ముస్తాబాద్ సర్కిల్‌లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపి కృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేస్తూ టపకాయలు కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా హామీలను రేవంత్ రెడ్డి అమలు చేసి, ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ కలిమొద్దీన్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అర్షద్, డి సి సి ప్రధాన కార్యదర్శి మున్నా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్, యన్ యస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్, నాయకులు మైపాల్, కనకయ్య, కనకయ్య, సలీమ్, శివ కృష్ణ, పవన్, సాయి ప్రతాప్, కాజా, ఇమ్రాన్, బుస్స వంశి, సీత బాలు, శంకర్, దాసు, శివ, రాజు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- బ్లాక్ బెల్టులు సాధించిన ఏడుగురు విద్యార్థులు



నవతెలంగాణ-మెదక్ టౌన్

జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం మూన్ బుడోకాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో జరిగిన ఈ పోటీల్లో పట్టణానికి చెందిన వరప్రసాద్, మధువరుణ్, సాయివారేణ్య, చంద్రశేఖర్, విజయప్రసాద్, యాదగిరి, గణేష్ కుమార్ బ్లాక్ బెల్టులు సాధించారు. వీరు గత పన్నెండుళ్లుగా నిత్యం శిక్షణ పొందుతున్నారు. ఇక నుంచి జాతీయ స్థాయిలో నిర్వహించే బ్లాక్ బెల్టు పోటీల్లో పాల్గొంటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్, మూనో బుడోకాన్ కరాటే గ్రౌండ్ మాస్టర్ కరాటే శేఖర్ పతకాలు, బెల్టులు ప్రధానం చేశారు. అనంతరం కరాటే అందరూ నేర్చుకోవాలని సూచించారు. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. తమను తాము రక్షించుకోవడంలో కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎగ్జామినర్లుగా యాదగిరి, కిష్టయ్య, బీరప్ప, సుభాష్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కార్యదర్శి రాజ్కుమార్, ఉపాధ్యక్షులు ఫజులొద్దిన్, యూనిట్ అధ్యక్షులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిసిన ఎంపీపీ



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన మాజీ మంత్రి హరీశ్‌రావును బుధవారం హైదరాబాదులో తమ నివాసంలో సిద్దిపేట రూరల్ మండల ఎంపీపీ శ్రీదేవి రామచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ ఏర్వ రమేష్, ఉప సర్పంచ్ కనకరాజు, మాజీ జెడ్పిటిసి యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన అల్వాల సర్పంచ్ కిష్టయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో దుబ్బాక నియోజకవర్గంలో మళ్లీ రాజకీయ పరిస్థితులు చక చక మారుతున్నాయి. బుధవారం దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన సర్పంచ్ కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వచ్చిన సర్పంచ్ కిష్టయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించడం జరిగిందన్నారు. గతంలో ముత్యంరెడ్డి చేసిన పనులు తప్ప మిగతా ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందడానికి ప్రజలు సహకరించాలన్నారు. మాజీ మంత్రి ముతిరెడ్డి హయాంలో గ్రామాలను అభివృద్ధి చెందాయని ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో జరిగిందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రాజు, స్వామీ పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసి గజ్వేల్ నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును బుధవారం గజ్వేల్ బీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, అల్వాల శ్రీనివాస్, తుమ్మ నరసింహులు, నిరుడు ఇస్తారి,గజ్వేల్ నరసింహులు, వసీంఖాన్ తదితరులున్నారు.

తుఫాన్ ప్రభావంతో రెండో రోజు వర్షం



నవతెలంగాణ-నంగునూరు

తుఫాను ప్రభావంతో బుధవారం నంగునూరు మండ లంలోని వివిధ గ్రామాల్లో గాలి, ఈదురుగాలులు, వాన వర్షం కురిసింది. మంగళవారం అంతంతమాత్రంగానే కురిసిన వర్షానికి తోడు బుధవారం ఉదయం నుంచి వర్షం పడింది. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోయాయి. రోడ్ల మీద ఆరబెట్టినా ధాన్యం కాపాడుకోవడానికి రైతులు ఉరుకులు పరుగులు తీశారు. అంతే కాదు కోతకు వచ్చిన వరిపంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను కారణంగా కురిసిన వర్షానికి కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ వర్షంతో వాతావరణ పూర్తిగా చల్లబడింది. రాబోయే రెండు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని నంగునూరు తహశీల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.

పొన్నంకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ ఉద్యమ నాయకుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని చాపగాని తండా గ్రామ శాఖ అధ్యక్షులు మాలోత్ శ్రీనివాస్ నాయక్ బుధవారం తెలిపారు. విద్యార్థి దశ నుంచి పొన్నం ప్రభాకర్ అంచలెంచలుగా ఎదిగారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2005 నుంచి 2009 వరకు మార్కెట్ చైర్మన్‌గా, 2009 నుంచి 2014 వరకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో పేపర్ స్ప్రే దాడికి గురయ్యాంన్నారు. నాటి నుంచి నేటి వరకు బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటా లు సాగించిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని గుర్తు చేశా రు. హుస్నాబాద్ ప్రాంతంలో ఐటిడిఏను పొన్నం ప్రభాకర్ ఏర్పాటు చేస్తారన్నారు.

జిల్లాను అభివృద్ధి చేసుకుందాం

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలో అభివృద్ధిలో వెనుకబడిన గ్రామాలు, మండలాలు, పట్టణాలను అభివృద్ధి చేసుకుందామని హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అన్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. బుధవారం హైదరాబాదులోని ఎల్లా హెూటల్‌లో హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంగా రేవంత్ రెడ్డి పేరును ప్రకటించినందుకు ఏఐసిసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎన్నో కార్యక్రమాలను చేశామన్నారు.సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గయాజుద్దీన్, సిద్దిపేట జిల్లా ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్, నజ్జు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం రామారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుచ్చోళ్ల రాములు పెద్ద కూతురు నవనీతకు ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. ఈమె భర్త కొంత కాలం క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. నాలుగు సంవత్సరాల క్రితం రామారం గ్రామానికి చెందిన కొంతం కరుణాకర్ (33)ను ఇల్లరికం తెచ్చి నవనీతకు మళ్లీ వివాహం చేశారు. వీరికి ఒక కూతురు కూడా జన్మించింది. మామ, అతని తోటిఅల్లుడు తనచూ తనతో గొడవ పడుతున్నారని కరుణాకర్ తన తల్లితో మొరపెట్టుకున్నాడు. ఇద్దరు కలిసి తనపై దాడి కూడా చేశారని తల్లికి వివరించాడు. తన భార్య నవనీతపై అనుమానంగా ఉందని తెలిపాడు. కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై శుక్రవారం మధ్యాహ్నం వడ్డేపల్లి గుర్రాల సోఫా చౌరస్తా వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం ఫోన్ ద్వారా తల్లికి సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ సోమవారం ఉదయం కరుణాకర్ మృతి చెందాడు. మృతుడి తల్లి దుర్గవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ దమ్మని రాము తెలిపారు. మండలంలో ఆయా శాఖల అధికారుల పని తీరుపై సర్వసభ్య సమాశంలో చర్చించనున్నామని, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు విధిగా హజరు కావాలని ఎంపీడీఓ కోరారు.